# అగ్గి రాజుకుంటున్న డివైడర్ కూల్చివేత

- మండిపడుతున్న బీఆర్ఎస్, బీజేపీ నేతలు
- 3 రోజులుగా ప్రచారమౌతున్న డివైడర్ కూల్చివేత
- మున్సిపాలిటీ కౌన్సిలర్లపై అధికారుల చిన్నచూపు
- కౌన్సిలర్లకు సమాచారమివ్వడం లేదని ఆరోపణ
- మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి
- ఉద్యమిస్తున్న ప్రజా సంఘాల ప్రతినిధులు



వర్ధన్నపేట/డిసెంబర్ 27,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో డివైడర్ కూల్చివేత రోజుకు అగ్గిరాజుకుంటుంది. శుక్రవారం బీఆర్ఎస్, బీజేపీ నేతలు సంఘటన స్థలాన్ని సందర్శించారు. ప్రైవేటు వ్యక్తుల కోసం ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసేందుకు ఓ వ్యక్తి ఎలా సాహసం చేస్తారు? అందుకు సహకరించిన వారు ఎవరని రాజకీయ పార్టీల నాయకులు ఆరా తీస్తున్నారు. గత మూడు రోజులుగా వర్ధన్నపేట నియోజకవర్గ పట్టణ పరిధిలో డివైడర్ కూల్చివేత ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులెవరూ స్పందించకపోవడం పట్ల రక రకాలుగా రాజకీయ నాయకులు అనుమానిస్తున్నారు. రాత్రికి రాత్రే డివైడర్ కూల్చివేయడం అంటే మాటలు కాదు, కూల్చివేయడానికి సాహసించిన వారికి వెనకాల అధికారులు, ప్రస్తుత అధికార పార్టీ నేతలు ఉన్నారనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గంలో 12 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఎన్నికల ద్వారా ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్లపై అధికారులకు ఎందుకు? అంత చిన్నచూపని నేతలు ప్రశ్నిస్తున్నారు. ఓ ప్రైవేటు వ్యక్తి తన అవసర నిమిత్తం ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వెనకాల అధికారుల ప్రోత్సాహం ఉందని వారు భావిస్తున్నారు. కూల్చివేతకు అనుమతులు ఉన్నా.. లేకపోయినా? కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వడం మున్సిపల్ అధికారుల బాధ్యతని గుర్తు చేశారు. అక్రమంగా రాత్రికి రాత్రే డివైడర్ కూల్చివేతకు పాల్పడ్డ వ్యక్తిపై మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడిగేవారు లేరని ఎవరి ఇష్టానికి వారు వ్యవహరిస్తూ, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ప్రజా సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. మూడు రోజులుగా అక్రమ కూల్చివేతపై దృష్టి సారించి, కూల్చివేతకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ అధికార యంత్రం పట్టింపు లేని విధంగా వ్యవహరించడంతో అన్ని ప్రజాసంఘాలను ఐక్యం చేసుకుని ఉద్యమించే దిశగా పయనిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కూల్చివేతకు గల కారణాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల రాజకీయ పార్టీలతో పాటు ప్రజా సంఘాల నాయకులు సమూహంగా కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

### ఆందోళనకు దిగిన బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు

అధికారముందని అడ్డగోలుగా ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ కూల్చివేతలు చేస్తే, సహించేది లేదని బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. రాత్రికిరాత్రే అక్రమంగా డివైడర్ లను కూల్చివేసిన ఘటనపై అఖిలపక్షం ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టి, డివైడర్ కూల్చివేసిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో కోట్ల రూపాయలు వెచ్చించి, నిర్మించిన డివైడర్ లను పెట్రోల్ పంప్ కోసం రాత్రికి రాత్రే కూల్చివేయడం సరికాదని బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు మండిపడ్డారు. కలెక్టర్ అనుమతులున్నాయంటూ బుకాయిస్తున్న మున్సిపల్ కమిషనర్ అనుమతి పత్రాలను ఎందుకు బయటపెట్టడంలేదంటూ ప్రశ్నించారు. కౌన్సిలర్లు జరిగిన ఘటనపై చర్చిస్తే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కమిషనర్ పొంతనలేని సమాధానాలు చెప్తూ దాటవేస్తున్నారని రెండో వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమణి ఆరోపించారు.

### డివైడర్ ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

**ఆర్ఎస్పి నాయకులు వల్లందాస్ కుమార్**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై నిర్మించిన డివైడర్ ధ్వంసం చేసిన వారిని గుర్తించి కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వ డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ అనుమతులు లేకుండా, డివైడర్ తొలగిస్తే సంబంధిత అధికారులు సూచి చూడనట్టుగా వ్యవహరించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని అన్నారు. రోడ్డు వెడల్పు జరుగుతున్నప్పుడు పట్టణానికి చెందిన నిరుపేదలు ఎంతో మందికి మున్సిపల్ అధికారులు కాస్త సమయమైనా ఇవ్వకుండా క్షణాలలో వారి ఇండ్లను తొలగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి డివైడర్ కూల్చివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేయడం వల్ల కూల్చివేతకు కారణమైన వ్యక్తులతో అధికారులు కుమ్మక్కైనట్లు భావించాల్సిన పరిస్థితి చోటు చేసుకుంటుందని అన్నారు. ఇప్పటికైనా కల్పించిన నష్టాన్ని భర్తీ చేస్తూ, యెధావిధిగా నిర్మాణ పనులు చేపట్టి, కూల్చివేతకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం

## - దేశాన్ని కాపాడిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ సింగ్

**- ఆయన మృతి చెందడం దేశానికి తీరని లోటు - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వరంగల్/డిసెంబర్ 27,(జర్నలిస్ట్ వార్త): మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంతాపం ప్రకటించారు. శుక్రవారం హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని అన్నారు. ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్న సమయంలో భారతదేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ సింగ్ అంటూ వారు కొనియాడారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని పేర్కొన్నారు. ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యమైందని చెప్పారు. కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని, సోనియా గాంధీకి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి సీనియర్ అడ్వకేట్ నిమ్మాని శేఖర్ రావు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

**- మధిర నియోజకవర్గ టిడిపి నేతలు**



మధిర/డిసెంబర్ 27,(జర్నలిస్ట్ వార్త): మధిర నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టౌన్ టీడీపీ బాధ్యులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర టీడీపీ నాయకులు చేకూరి శేఖర బాబు, మధిర పట్టణ టీడీపీ మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు మేడేపల్లి రాణి, సీనియర్ టీడీపీ నాయకులు పాశం రామనాథం, సట్టు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, రాయప్ప, గణేష్, కిషోర్ పాల్గొని మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వివిధ హోదాలలో పని చేశారని గుర్తు చేశారు. వివిధ భాద్యతలు ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. భారతదేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని అన్నారు. ఆర్థిక దుస్థితి నుండి కేంద్ర ఆర్థిక మంత్రిగా భారతదేశాన్ని కాపాడిన మహోన్నతులని మాట్లాడారు. తన తరువాత పాలకులు ఆదర్శవంతంగా, స్ఫూర్తిదాయకంగా, నిరాడంబరంగా ఎలా ఉండాలో, ప్రభుత్వ ఖజానా ఎలా సద్వినియోగం చేయాలో ఆచరణలో నిరూపించిన చరితార్థులు, రాజనీతి జ్ఞానవంతులని కొనియాడారు.వారి వెంట టీడీపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు





బోథ్ /డిసెంబర్27(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, సాధారణ ప్రజలు శుక్రవారం పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి, ఆర్థిక అస్థిరతతో కొట్టుమిట్టాడుతున్న భారత దేశంలో మిశ్రమ ఆర్థిక విధానాలను తీసుకువచ్చి ప్రభుత్వ ప్రైవేటు పెట్టుబడులే కాకుండా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకువచ్చి దేశీయ మార్కెట్లను కాపాడిన ఆర్థిక రాజనీతజ్ఞుడు దివంగత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ



జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంతో పాటు,దేశంలో కరువు వలసల నివారణకు ఉపాధి హామీ చట్టాన్ని, పోషకాహార లోపం లేకుండా ఆకలి చావులు ఉండవద్దని ఆహార భద్రత చట్టాన్ని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టాన్ని అమలు చేశారన్నారు. పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి దేశంలో నూతన సంస్కరణలను తీసుకువచ్చింది వారి హయాంలోని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ లేని లోటు భారత ప్రజలతో పాటు అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, మాజీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, తాజా మాజీ ఎంపీటీసీలు చట్ల ఉమేష్, షేక్ నాజర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, భోజన్న, షేక్ షాకీర్, గట్ల గంగాధర్, ఉమేష్, పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం

**-మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి**



రాయపర్తి/డిసెంబర్ 27(జర్నలిస్ట్ వార్త): మాజీ ప్రధాని, ఆర్థిక రంగ పితామహుడు మన్మోహన్ సింగ్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం అని ఆయన మృతి విషాదకరం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ప్రదానుల్లో ఒక్కరని అన్నారు.ఆయన సేవలు ఎనలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షుడు కోతి కళ్యాణ్,టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్,ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ మండల అద్యక్షుడు చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల యాదగిరి,రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎనగంధుల మురళీ, లేతకుల యాదవ రెడ్డి, ఎల్లా రెడ్డి,యాకుబ్ నాయక్, యాకయ్య, రామా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

